సాక్షి రాజన్న సిరిసిల్ల

బుధవారం । 23 । ఏప్రిల్ । 2025



కొనసాగుతున్న రద్దీ

వేములవాడ: రాజన్నకు మంగళవారం సైతం భక్తుల రద్దీ కొనసాగింది. ధర్మగుండంలో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. కోడె మొక్కు చెల్లించుకున్నారు.



శ్రీనివాస కల్యాణం

సిరిసిల్లటౌన్: లోక కల్యాణార్థం శ్రీశాల శ్రీలక్ష్మీవేంవెంకటేశ్వర ఆలయంలో మంగళవారం శ్రీనివాస కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం
40.0/27.0

జిల్లావ్యాప్తంగా నేడు ఎండ తీవ్రత కొనసాగుతుంది. వడగాలులు వీస్తాయి. ఉక్కపోత ఉంటుంది. రాత్రి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి.

న్యూస్‌రీల్

ప్రశాంతంగా ‘ఓపెన్’ పరీక్షలు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: జిల్లాలో ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు తెలిపారు. మంగళవారం ఉదయం 4 పరీక్షా కేంద్రాల్లో 954 మంది విద్యార్థులకు 865 మంది హాజరైనట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 కేంద్రాల్లో 114 విద్యార్థులకు 102 మంది హాజరైనట్లు పేర్కొన్నారు.

ధాన్యాన్ని గోదాంలకు తరలించాలి



ధాన్యం తరలింపును పరిశీలిస్తున్న డీఆర్డీవో శేషాద్రి

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే గోదాంలకు తరలించాలని డీఆర్డీవో శేషాద్రి కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. మంగళవారం మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని మాయిశ్చర్ వచ్చిన వెంటనే తూకం వేసి గోదాంలకు తరలించాలన్నారు. లారీల సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. రైతులకు కేంద్రాల్లో నీడ, నీటి సౌకర్యం కల్పించాలని, గన్నీసంచుల కొరత లేకుండా చూడాలని, టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆర్ఐ శ్రావణ్, సివిల్ సప్లయ్ అధికారి సందీప్, ఇన్‌చార్జి డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం మల్లేశం, సీసీలు దేవేందర్, సుధాకర్, పద్మ, వీవోఏ రేణుక ఉన్నారు.

స్వల్పంగా పెరిగిన ఇంటర్ ఉత్తీర్ణత

- ఫస్టియర్ 51.74.. సెకండియర్‌లో 66.43 శాతం ఉత్తీర్ణత
- బైపీసీలో గంభీరావుపేట ప్రభుత్వ కాలేజీ విద్యార్థికి 989 మార్కులు



సిరిసిల్ల ప్రభుత్వ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

సిరిసిల్లఎడ్యుకేషన్: ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో గతేడాదితో పోలిస్తే సెకండియర్‌లో ఉత్తీర్ణత శాతం స్వల్పంగా పెరిగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ప్రకటించింది. గతేడాది సెకండియర్‌లో 65.21 శాతం, ఈసారి 66.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్టియర్‌లో గతేడాది 56.62, ఈ విద్యా సంవత్సరం 51.74 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఈసారి ఫస్టియర్‌లో 3,189 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 1,976 మంది, సెకండియర్‌లో 3,670 మందికి 2,438 మంది పాసయ్యారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు వచ్చేనెల 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సప్లిమెంటరీ పరీక్ష ఫీజు ఈనెల 23 నుంచి 30 వరకు చెల్లించవచ్చని, రీ వెరిఫికేషన్, రీకౌంటింగ్ కోసం ఈనెల 23 నుంచి 30 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. కాగా, గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కీర్తన బైపీసీలో 989 మార్కులు సాధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ స్థానంలో ఉన్నట్లు డీఐఈవో తెలిపారు.

కేజీబీవీలో ఫలితాలు..

జిల్లాలోని కస్తూరిబా పాఠశాలల విద్యార్థులు సత్ఫలితాలు సాధించినట్లు జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు తెలిపారు. సిరిసిల్ల కేజీబీవీలో సీఈసీ విభాగంలో ఎ.అశ్విని 913, కేజీబీవీ తంగళ్లపల్లి ఎంపీహెచ్‌డబ్ల్యూలో రేష్మ 968 మార్కులు సాధించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్నబోనాల గురుకులంలో ఫస్టియర్ 86 శాతం, సెకండియర్ 84 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో సామ శరణ్య 457, బైపీసీలో నందిని 424, సెకండియర్ ఎంపీసీలో లహరి 940, బైపీసీలో అశ్విత 980 మార్కులు సాధించగా వారిని ప్రిన్సిపాల్ అభినందించారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి రాధిక జైస్వాల్

కోనరావుపేట(వేములవాడ): విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. మంగళవారం మండలంలోని మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలలో మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞానసదస్సులో మాట్లాడారు. విద్యార్థులు ఎలాంటి కేసుల్లో ఇరుక్కోకుండా జాగ్రత్తగా ఉండాలని, ఒక్కసారి కేసులో ఇరుక్కుంటే ఎప్పటికీ కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఉచిత న్యాయసేవాకేంద్రం ఉందని, నిరుపేదలు సహాయం పొందవచ్చన్నారు. లోక్ అదాలత్‌లో సివిల్ కేసులను పరిష్కరించుకుంటే కేసు కొట్టేయడంతో పాటు ఆ కేసుల్లో కోర్టుకు కట్టిన ఫీజు కూడా వాపస్ ఇవ్వబడుతుందన్నారు. సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపాల్ రాంసూరత్‌యాదవ్, న్యాయవాదులు ఆడెపు వేణు, పెంట శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

భూభారతితో సమస్యలు దూరం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మాట్లాడుతున్న విప్ శ్రీనివాస్


రుద్రంగి/చందుర్తి: భూ భారతి చట్టంతో ధరణి ఇబ్బందులు దూరం కానున్నాయని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రుద్రంగిలో భూ భారతిపై అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథులుగా విప్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ధరణి ఇబ్బందులు దూరం చేయాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇతర మంత్రులు, నిపుణులు భూ భారతి చట్టాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టంలోని వివరాలు వెల్లడించారు.

శాశ్వత పరిష్కారానికే భూ భారతి

భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. మంగళవారం చందుర్తి రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు. కొత్త చట్టం ద్వారా భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్, నిషేధిత భూముల మార్పులు, చేర్పుల వంటి సేవలు సులభతరం అవుతాయన్నారు. అలాగే చందుర్తి మండలం మల్యాల, సనుగుల, లింగంపేట, రుద్రంగి మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తూకం వేసిన ధాన్యం వెనువెంటనే తరలించాలని ఆదేశించారు. రుద్రంగి మండలం గైదిగుట్ట తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, చందుర్తి తహసీల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, డైరెక్టర్లు మర్రి కృష్ణ, నాగుల శంకర్, నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.







ఇంటర్ ఫలితాల్లో 'సర్కార్' సత్తా

- ప్రైవేట్ కాలేజీలకు దీటుగా మార్కులు సాధించిన విద్యార్థులు

చందుర్తి మండలంలో..


రాంచరణ్


అశ్విని


అనిషా

చందుర్తి(వేములవాడ): మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ సెకండియర్‌లో చిలుముల రాంచరణ్ 984, యాస అశ్విని, బండ అనిషా 968, బైపీసీలో ముదిగంపల్లి పావని 922 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో మ్యాదరి సృజన్ 407 మార్కులు సాధించారు.

వేములవాడ కస్తూరిబాలో..


పి.హాశ్వితి


ఎస్.సుష్మిత

వేములవాడ రూరల్: వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి కస్తూరిబా గురుకులం విద్యార్థి పి.హాశ్వితి ఎంపీసీలో 974, ఫస్టియర్ బైపీసీలో ఎస్.సుష్మిత 424 సాధించినట్లు ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు.

కోనరావుపేటలో..


జస్వానాను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కోనరావుపేట(వేములవాడ): మండలంలోని మోడల్‌స్కూల్‌లో సెకండియర్ ఎంపీసీలో డి.జస్వానా 987, పల్లి శ్రీవల్లి 972, కుడుకల అమూల్య 971, బైపీసీలో బుర్రవేణి శ్రీజ 984, వంకాయల సంజన 967, చక్రాల సిరివెన్నెల 955 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో దుండిగాల వైష్ణవి 452, బోయిని అక్షయ 440, బైపీసీలో సుదగోని సాత్విక 344 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంపీసీలో ఎస్.యశ్వంత్ 876, బైపీసీలో కావ్యశ్రీ 920, సీఈసీలో ఎస్కే.నస్రీన్ 727 మార్కులు సాధించారు.


సిరిసిల్లటౌన్: విద్యార్థులను అభినందిస్తున్న బాలికల జూనియర్ కళాశాల సిబ్బంది


స్నేహిక


సాహితీమిత్ర

సిరిసిల్లటౌన్: ఇంటర్‌మీడియట్ ఫలితాల్లో సర్కారు కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. ప్రైవేట్‌కు దీటుగా మార్కులు సాధించారు. సిరిసిల్ల బాలికల జూనియర్ కళాశాలలో సెకండియర్ బైపీసీలో బుసమల్ల సాహితీమిత్ర 980, జిల్లా రాధిక 966, ఎంపీసీలో కోడం వైశాలి 955, సీఈసీలో పత్రి స్వప్న 900, హెచ్ఈసీలో సుస్మిత 951, ఫస్టియర్ ఎంపీసీలో పెండేటి స్నేహిక 462, కుడిక్యాల అఖిల 461, బైపీసీలో ఉడుత లాస్య 422, గంగిశెట్టి రాజస్విని 418, సీఈసీలో గాజుల శివాని 455, హెచ్ఈసీలో ఖతీజా ఫలక్ 320 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ ఎంపీటీసీలో కె.అరవింద్ 963, టి.శరణ్య 960, శశి 955, బైపీసీలో మనీష్ 967, భువన 940, సీఈసీలో సాయికృష్ణ 983, పూజ 948, అల్తాఫ్ 940, హెచ్ఈసీలో రమ్య 904, ఏఅండ్‌టీలో మాన్విత 904, ఏఈటీలో జి.రాకేశ్ 911, సీటిలో సాయిరాం 872 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ విజయరఘునందన్, డీఐఈవో వై.శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

మైనార్టీ గురుకులంలో..


హేమంత్


ఆదిల్ షరీఫ్

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఎంఎల్‌టీ ఫస్టియర్లో 500 మార్కులకు ఉడుత హేమంత్ 496 సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఎల్ఎమ్‌డీటీలో ఆదిల్ షరీఫ్ 483 మార్కులు సాధించాడు. ఈసందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

వీర్నపల్లి మోడల్‌స్కూల్‌లో..


చైతన్య


షణ్ముఖశ్రీ

వీర్నపల్లి(సిరిసిల్ల): మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌కు చెందిన బి.షణ్ముఖశ్రీ ఫస్టియర్ ఎంపీసీలో 470 మార్కులకు 446, టి.శ్రావంతి 407, సెకండియర్ బైపీసీలో చొప్పరి చైతన్య 1000 మార్కులకు 949, ఆర్.అర్చన ఎంపీసీలో 1000 మార్కులకు 919 సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్ తెలిపారు.

ఎల్లారెడ్డిపేట పరిధిలో..


కె.నిహారిక


స్పందన


రిహాన్


బి.రాణి

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. సెకండియర్ ఎంపీసీలో ఎండీ రిహాన్ 982, బైపీసీలో బి.రాణి 960, సీఈసీలో కె.నిహారిక 935 మార్కులు సాధించారు. ఫస్టియర్ సీఈసీలో స్పందన 437, బైపీసీలో ధనలక్ష్మి 382, ఎంపీసీలో కె.చర్రిత 426 మార్కులు సాధించారు. వీరిని కళాశాల అధ్యాపకులు అభినందించారు. అలాగే దుమాల ఏకలవ్య గురుకులం విద్యార్థులు సెకండియర్ ఫలితాల్లో ప్రతిభచూపారు. ఓవరాల్‌గా 90 శాతం ఫలితాలతో కాలేజీ మండలంలో అగ్రస్థానంలో నిలిచింది. కాలేజీకి చెందిన విద్యార్థులు ఎంపీసీలో 975, బైపీసీలో 961, సీఈసీలో 849 మార్కులు సాధించారు.

రుద్రంగి కేజీబీవీ..


లహరిక

రుద్రంగి(వేములవాడ): మండల కేంద్రంలోని కేజీబీవీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కె.లహరిక ఫస్టియర్ ఎంపీసీలో 470 మార్కులకు 457 సాధించింది. జిల్లాలోని కేజీబీవీలో చదివే విద్యార్థుల్లో మొదటి స్థానంలో నిలిచింది.

ఇల్లంతకుంటలో..


ధీరజ

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట మోడల్‌స్కూల్ విద్యార్థిని యామ ధీరజ సెకండియర్ ఎంపీసీలో 987, ఫస్టియర్ ఎంపీసీలో కె.పర్ణిక 460 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కుమ్మరవేణి సాగర్ ఎంపీసీలో 986 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ దేవరాజం పేర్కొన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థి జె.సాయిప్రియ ఎంపీసీలో 460 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు.

బద్దెనపల్లి గురుకుల విద్యార్థుల హవా


బి.నందిని


కె.శ్రీజ


కె.కీర్తన


కె.వర్శిత

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినులు ఉత్తమ మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు. ఎంపీసీలో బి.నందిని 995, కె.కీర్తన 979, కె.వర్శిత 976, ఏ.హేమలత 976, జి.అఖిల 974, కె.నిత్యశ్రీ 974, బైపీసీలో బి.మమత 989, హరిప్రియ 981, డి.వర్శిని 980, ఎం.చందన 975, సీహెచ్.గాయత్రి 965 మార్కులు సాధించారు. ఫస్టియర్ బైపీసీలో కె.శ్రీజ 437, శ్రీవాణి 433, సాత్రిక 432, ఐశ్వర్య 432, అభినయ 427, ఎంపీసీలో ఎం.సౌమ్య 453, అనూష 451, హరిణి 448, సోనా 441, దీక్షిత 437 మార్కులు సాధించారు.

ముస్తాబాద్‌లో..


అభిషేక్


జశ్వంత్‌కుమార్


రిషంత్‌కుమార్


శ్రీకాంత్


చందన


స్ఫూర్తి

ముస్తాబాద్(సిరిసిల్ల): మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ సెకండియర్‌లో జె.రంజిత్ 880, శైలజ 810, బైపీసీలో పి.కీర్తిక 819 మార్కులు సాధించారు. బైపీసీ ఫస్టియర్‌లో డి.పూజ 440 మార్కులకు 419, దయానంద 396 మార్కులు సాధించారు. నామాపూర్ మోడల్‌స్కూల్‌లో బైపీసీ సెంకడ్ఇయర్‌లో ఎస్. చందన 945, ఎంపీసీలో ఇ.స్ఫూర్తి 942, సీఈసీలో ఎస్.శ్వేత 891 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ నర్సింహారాజు తెలిపారు. ఎంపీసీ ఫస్టియర్‌లో రిషిత 447, శ్రీహర్ష 446, బైపీసీలో రుచిత 397 మార్కులు సాధించారు. బాలుర గురుకుల విద్యాలయంలో ఎంపీసీలో ఎం.అభిషేక్ 973, బైపీసీలో జి.జశ్వంత్‌కుమార్ 968, ఫస్టియర్ బైపీసీలో బి.శ్రీకాంత్ 418, ఎంపీసీలో జి.రిషంత్‌కుమార్ 446 మార్కులు సాధించారు.

గంభీరావుపేటలో..

గంభీరావుపేట(సిరిసిల్ల): మండలంలోని నర్మాల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన అన్నిక సెకండియర్ ఎంపీసీలో 978, శివాణి 966 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో మహతి 968, వైశాలి 959, ఫస్టియర్ ఎంపీసీలో రచన 463, కీర్తి 455, బైపీసీలో శ్రీజ 419, అమూల్య 408 మార్కులు సాధించారు.

బోయినపల్లి మోడల్‌స్కూల్‌లో..

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని మోడల్ స్కూల్‌లో ఎంపీసీ సెకండియర్‌లో 61.05 శాతం, బైపీసీలో 50 శాతం, సీఈసీలో 31 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ తెలిపారు. సీఈసీ సెకండియర్‌లో మద్దెల స్పందన 877, ఫస్టియర్ ఎంపీసీలో దూస భావన 399, ఎం.స్వర్ణలత 396 మార్కులు సాధించారు. ఫస్టియర్ సీఈసీలో పది మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఫెయిల్ అయినట్లు పేర్కొన్నారు.

కేసీఆర్ పార్టీ పెట్టకుంటే తెలంగాణ వచ్చేదే కాదు

- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్


మాట్లాడుతున్న వినోద్‌కుమార్

సిరిసిల్ల: కేసీఆర్ 2001లో టీఆర్ఎస్(బీఆర్ఎస్)పార్టీని పెట్టకపోతే తెలంగాణ వచ్చేది కాదని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు సాగునీటి ప్రాజెక్టులు రాక, సాగునీరు లేక.. ఇన్ని పంటలు పండేవి కావని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. తెలంగాణ సాధన ఆకాంక్ష 1960లో మొదలై 360 మంది విద్యార్థుల బలిదానాలతో సాగిందన్నారు. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించినప్పుడు.. అప్పటి సీఎం చంద్రబాబు ఇది మూణ్నాళ్ల ముచ్చటే అని కొట్టిపారేశారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెలంగాణ జెండాను ఎత్తుకున్న కేసీఆర్ ఐదుగురు ఎంపీలతో 32 జాతీయ పార్టీల అంగీకారాన్ని సాధించి తెలంగాణ సాధించారని వివరించారు. బీఆర్ఎస్ పాతికేళ్ల ఆవిర్భావ వేడుకలకు జనం స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారని, అన్ని ఏర్పాట్లు బాగా చేశామన్నారు. అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలు ఎగరేసి సభకు రావాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి మూడేళ్లే.. టీఆర్ఎస్‌కు పాతికేళ్లు అంటున్న కాంగ్రెస్, బీజేపీ నేతల తీరును వినోద్‌కుమార్ తప్పుబట్టారు. ఎన్నిసార్లు కాంగ్రెస్, బీజేపీలు పేర్లు మార్చుకున్నాయో చరిత్రను చూడాలని, గుర్తులను కూడా మార్చుకున్నాయని స్పష్టం చేశారు. సమావేశంలో వేములవాడ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చలిమెడ లక్ష్మీనర్సింహారావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులు గూడూరి ప్రవీణ్, ఆకునూరి శంకరయ్య, ఏనుగు మనోహర్‌రెడ్డి, బొల్లి రామ్మోహన్, సిద్ధం వేణు, మాట్ల మధు, చీటి లక్ష్మణ్‌రావు, ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, గడ్డం నాగరాజు, కుంబాల మల్లారెడ్డి, జక్కుల నాగరాజుయాదవ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో ఆత్మహత్య


శశిరేఖ(ఫైల్)

పాలకుర్తి(రామగుండం): ఇంటర్మీడియెట్ పరీక్షలో ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘనశ్యాందాస్‌నగర్(జీడీనగర్) గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. సాపల్ల ఎల్లయ్య– గంగమ్మ దంపతుల కూతురు సాపల్ల శశిరేఖ(17) సిరిసిల్లలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివింది. ఇటీవల ఇంటర్ పరీక్షలు రాసింది. అయితే, శశిరేఖ తల్లి గంగమ్మ ఉదయమే పనికోసం పెద్దపల్లికి వెళ్లింది. తండ్రి ఎల్లయ్య కన్నాల బోడగుట్ట క్వారీలో పనికి వెళ్లాడు. శశిరేఖ ఒంటరిగా ఉన్నది. మంగళవారం వెలుబడిన ఇంటర్ ఫలితాల్లో కామర్స్ సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయిన శశిరేఖ.. మనస్తాపంతో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లిదండ్రులు సాయంత్రం ఇంటికి వచ్చిచూసేసరికి శశిరేఖ విగతజీవిగా కనిపించడంతో బోరున విలపించారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒకకుమార్తె కాగా ఇద్దరు కుమారులలో ఒకరు ప్రస్తుతం బాసర ట్రిపుల్ ఐటీలో చదువుచున్నాడు. మరో కుమారుడికి ఇటీవలనే నేవీలో ఉద్యోగం రాగా శిక్షణ నిమిత్తం కేరళలో ఉంటున్నాడు. అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు అర్ధంతరంగా తనువు చాలించడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై స్వామి తెలిపారు.

యువకుడి అనుమానాస్పద మృతి


రాకేశ్ (ఫైల్)

బోయినపల్లి(చొప్పదండి): మండల కేంద్రానికి చెందిన సందరగిరి రాకేశ్ (24) అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఎస్సై పృథ్వీధర్‌గౌడ్, స్థానికులు తెలిపిన వివరాలు.. బోయినపల్లికి చెందిన రాకేశ్ డిగ్రీ చదివి కరీంనగర్‌లో ప్రైవేట్ జాబ్ చేస్తూ అక్కడే నివాసం ఉంటాడు. ఇంట్లో జరిగిన కార్యానికి ఈనెల 17న గ్రామానికి వచ్చాడు. 18న ఉదయం బైక్‌పై బయటకు వెళ్లాడు. డ్యూటీకి వెళ్లాడని ఇంట్లో వాళ్లు అనుకున్నారు. ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో కంగారు పడ్డారు. మంగళవారం బోయినపల్లి– మర్లపేట శివారు లక్కుంట పరిసరాల్లో ఓ బైక్, వ్యక్తి మృతదేహం ఉండడాన్ని ఉపాధి కూలీలు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా కొద్ది రోజులుగా తన కుమారుడు ఏదో బాధలో ఉంటున్నాడని తండ్రి గమనించి అడిగితే.. తన ప్రైవేటు ఫొటోలు స్నేహితుల వద్ద ఉన్నాయని, అవి బయట పెడితే తన పరువు పోతుందని తండ్రికి చెప్పాడని పోలీసులు తెలిపారు. రాకేశ్ ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని బంధువులు పేర్కొంటున్నారు. మృతదేహం కుళ్లిపోయింది. వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రాకేశ్ మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. తన కుమారుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడని తండ్రి మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

సిరిసిల్లటౌన్: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు వెంటనే చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు కోరారు. మంగళవారం డీఆర్‌డీఏ ఆఫీసులో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా వేతనాలు రావడం లేదన్నారు. ప్రతి నెల మొదటి తారీఖునే వేతనాలు అందించాలని కోరారు. జంగం అంజన్న, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.


కొత్తపల్లి: ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి సత్తాచాటిన విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి


ట్రినిటి కళాశాల టాపర్స్‌తో విద్యాసంస్థల అధినేత మనోహర్‌రెడ్డి

'ట్రినిటి' జయకేతనం

సప్తగిరికాలనీ(కరీంనగర్): ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్‌లోని ట్రినిటీ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. ఫస్టియర్ ఎంపీసీలో జి.మధురిమ 468 మార్కులు, సిరివైష్ణవ్య, ఉమాదేవి, వికాశ సాహి, శశాంక, లహరిక, అనూష, వైష్ణవి, అర్చన, వైష్ణవి, హారిక, శ్రీవర్ష, శ్రీజ, రిషిక, శరణ్య, ఫబిత ఐనాయత్, రశ్మిత, నేహ, నిఖిత 467మార్కులు సాధించారు. 48మంది 466 మార్కులు, 67 మంది 465 మార్కులు సాధించారు. బైపీసీలో పి.సహస్ర, ఎల్.హేమనందిని 438 మార్కులు, 16మంది 436 మార్కులు, 21మంది 435మార్కులు సాధించారు. సీఈసీలో వైష్ణవి 494మార్కులు, రాహుల్, దీపిక 490 మార్కులు, ఎంఈసీలో భువన విజయ్ 479, శ్రావణి 467మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో వి.రశ్మిత 995 మార్కులు, అజయ్, హితేష్, బాలాజీ, సంధ్య, ప్రణతి, సాయిసంహిత 994 మార్కులు, 13మంది 993, 21మంది 992, 27మంది 991మార్కులు సాధించారు. బైపీసీలో డి.జ్యోత్స్న 996, మహతి, పల్లవి 994మార్కులు, నలుగురు 993, ఏడుగురు 992మార్కులు, 12 మంది 991 మార్కులు సాధించారు. సీఈసీలో శృతి 981, ఎంఈసీలో రిషిక 980మార్కులు సాధించారు. వీరిని విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి అభినందించారు.


శ్రీచైతన్య టాపర్స్‌తో కళాశాల కరస్పాండెంట్ రమేశ్‌రెడ్డి

'శ్రీ చైతన్య' విజయఢంకా

సప్తగిరికాలనీ(కరీంనగర్): ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్‌లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. సెకండియర్ ఎంపీసీలో ఆర్.వైష్ణవి 993, లాస్విక 992, జి.శ్రీనిత్య, పి.భరత్‌రెడ్డి, అకిరానందన్ 991 మార్కులు సాధించారు. బైపీసీలో అభ్యుదయ 994, ఎస్.భార్గవి 992, పి.స్ఫూర్తిశ్రీ, బి.రోహిత్ 990 మార్కులు సాధించారు. సీఈసీలో మధుమిత 961, ఎంఈసీలో ఎం.భానుప్రకాశ్ 951 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో ఎ.లక్ష్మీహాసిని 468, జి.శ్రీహిత, పి.హాసినిరావు, ఎం.సాత్విక, జి.శ్రీనిధి, కె.మైత్రి 467 మార్కులు సాధించారు. 466పైగా మార్కులు 22మంది, 465 పైగా మార్కులు 14 మంది సాధించారు. బైపీసీలో ఇ.అఖిల, ఔష సినివాసన్ 437, ఎస్.విష్ణు, వి.లహరి, ఆర్.అక్షయశ్రీ, సీహెచ్.కార్తీక్ 436 మార్కులు, ఎంఈసీలో ఎల్.కమలేశ్ 474, సూర మనీష 470, సీఈసీలో హరిణి 492, కె.అంజలి 491 మార్కులు సాధించారు. వీరిని విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేశ్‌రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు మల్లారెడ్డి, రాధాకృష్ణ, మోహన్‌రావు, ఏజీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న రెసోనెన్స్ చైర్మన్ డా.అంజిరెడ్డి

సత్తాచాటిన 'రెసోనెన్స్' విద్యార్థులు

కరీంనగర్/కొత్తపల్లి(కరీంనగర్): కరీంనగర్‌లోని కోట ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలోని రెసోనెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించారని కళాశాల చైర్మన్ డి.అంజిరెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. ఎంపీసీలో టి.భావన, జి.సాయి అక్షిత్, కె.సహనశ్రీ, యూ.అహన్య, ఎస్.శ్రీఅక్షిత, పి.సంజన 467/470 మార్కులు, కె.కీర్తన, ఎం.అక్షయ, కె.అక్షయవర్ధన్, బి.సహశ్రీ, టి.విజయవర్ధన్, ఎం.నివ్యరెడ్డి, కె.సాత్విక్, సిహెచ్ హాస్యరెడ్డి 466/470 మార్కులు, ఏడుగురు 465, 10 మంది 464 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో ఎం.శ్రీష 436, బి.సాయి త్రిపుర 435, వై.వంశిక, ఎం.సంజనా నాయక్, ఎం.తేజస్వినిలు432 మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ఎం.శ్రీనిత, ఎస్.శృతిలు 987/1000 మార్కులతో పాటు ఆరుగురు 980 ఆపై మార్కులు సాధించినట్లు తెలిపారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎస్వీజేసీ కళాశాల యాజమాన్యం

'ఎస్వీజేసీ' విజయదుందుబి

కరీంనగర్: ఇంటర్ ఫలితాల్లో ఎస్వీజేసీ విద్యార్థులు విజయదుందుబి మోగించారు. ఫస్టియర్‌లో ఎంపీసీలో సీహెచ్ రాజశేఖర్‌రెడ్డి 468, బి.వెన్నెల 466, బి.శ్రీనిత్య 466, బి.హరిణి 465, ఎస్.అరుణ్‌తేజ 464, కె.సహస్ర 463, ఎస్కే.తమన్నా 463, జె.సునీల్ 462, పి.సంజన 462, ఏ.హర్షవర్ధన్ 462 మార్కులు సాధించారు. బైపీసీలో పి.సహస్ర 437, డి.శివకుమార్ 437, డి.శ్రీనిధి యాదవ్ 435, ఎం.స్పందన 434, అనికేత్ మిశ్రా 434,శ్రీవల్లి 432, బి.రుచిత 431, ఎస్.నిహారక 430 మార్కులు సాధించారు. సెకండియర్ బైపీసీలో పి.లిఖిత 992, ఎం.స్ఫూర్తి 992, ఎస్.రిషిక 991, టి.లిఖిత గౌడ్ 989, ఆర్.మేఘన 988, కె.కార్తీక్ 988, ఎస్.లావణ్య 987, ఎం.త్రినిజ 987, ఎస్.రక్షిత 987 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఊట్కూరి మహిపాల్‌రెడ్డి అభినందించారు. ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, వెంకట వరప్రసాద్, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఎస్ఆర్' ప్రభంజనం

తిమ్మాపూర్: ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్ జిల్లాలోని ఎస్ఆర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ సెకండియర్‌లో ఎంపీసీలో 45 మంది 990 మార్కులకుపైగా సాధించారు. బైపీసీలో నలుగురు 990కిపైగా మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో 63 మంది 465 మార్కులకుపైగా సాధించారు. బైపీసీలో 435 మార్కులకుపైన సాధించి ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎంపీసీ సెకండియర్‌లో కాసర్ల భవాని, అబ్దుల్ రయాన్ 994 మార్కులు, సింధూజ 993 మార్కులు సాధించగా, 992 మార్కులు 16మంది సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో బి.సహస్ర 993మార్కులు, కదిరి స్ఫూర్తి, కొత్తపల్లి జాహ్నవి 992మార్కులు, నాదే పూజిత 991మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో బండి ప్రతిష్ట, మండలోజి వైశాలిని 468 మార్కులు, ఏడుగురు 467 మార్కులు సాధించారు. బైపీసీ ఫస్టియర్‌లో హజామా హవీన్ 436 మార్కులు, దాడి శివాని, కీర్తన, వాసవి 435మార్కులు సాధించారు. వీరిని జోనల్ ఇన్‌చార్జి తిరుపతి, విద్యాసంస్థలు చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, డీజీఎం వాసుదేవరెడ్డి అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న నేదురి తిరుపతి